# బ్రహ్మోత్సవాలకు కేతకి సంగమేశ్వర క్షేత్రం ముస్తాబు



5

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి శైవ క్షేత్రాలలో ఒకటైన దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.

ఝరాసంగం(సంగారెడ్డి),(సిరి న్యూస్):


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, ఫిబ్రవరి 12, 2026 | సంపుటి-2 సంచిక-54 పేజీలు-10

The Largest Readers Local Digital Daily






## ఉమ్మడి జిల్లాలో...

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

- సంగారెడ్డిలో జగ్గారెడ్డి హంగామా
- మెదక్ జిల్లా రామాయంపేటలో ఘర్షణ
- సిద్దిపేట జిల్లాలో ప్రశాంతం
- సంగారెడ్డి జిల్లాలో 76.01 శాతం నమోదు



మున్సిపల్ ఎన్నికల హంగామా ముగిసింది....ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 19 మున్సిపాలిటీలలో బుధవారం నిర్వహించిన ఎన్నికలు చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. సంగారెడ్డి జిల్లాలో 11, మెదక్ జిల్లాలో 4, సిద్దిపేట జిల్లాలో 4 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని 11 మున్సిపాలిటీల పరిధిలోని 256 వార్డులకు ఎన్నికలు జరిగాయి. కాగా సంగారెడ్డిలోని 34వ వార్డులో సీఐ శివకుమార్ కాంగ్రెస్ అభ్యర్థి అడ్డూ కాలర్ పట్టుకొని నెట్టివేశాడని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మొత్తంగా జిల్లాలోని 11 మున్సిపాలిటీలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.

సంగారెడ్డి, (సిరిన్యూస్)



# మా అభ్యర్థి కాలర్ పట్టుకుంటావా!

## దమ్ముంటే రా..నువ్వో నేనో తేల్చుకుందాం

- కాంగ్రెస్ అభ్యర్థి అడ్డూ కాలర్ పట్టుకున్న సీఐ
- పోలీసులతో వాగ్వివాదానికి దిగిన జగ్గారెడ్డి
- పోలింగ్ ఆపివేయిస్తానంటూ హెచ్చరిక
- బీఆర్ఎస్ కు తొత్తుగా పనిచేస్తున్నాడని ఆరోపణ
- పోలింగ్ స్టేషన్‌లోకి చొచ్చుకెళ్ళేందుకు ప్రయత్నం..అడ్డుకున్న పోలీసులు
- అడిషనల్ ఎస్పీ హామీతో సద్దుమణిగిన గొడవ

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి హల్‌చల్







లోపలి పేజీల్లో..








# పోటెత్తిన ఓటర్లు

- **మున్సిపల్ ఎన్నికల్లో భారీగా పొలైన ఓట్లు**
- **ఇస్నాపూర్ లో 80.55, ఇంద్రేశం లో 84.84**

**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపారు. ఇందుకు పొలైన ఓట్ల శాతం చుస్తే తెలుస్తోంది. ఉదయం 7 గంటల నుంచే ఓటు హక్కు వినియోగించేందు కునేందుకు ఉత్సాహం చూపారు. వివిధ పార్టీల నాయకులు ఓటింగ్ సరళి ని పరిశీలించేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చి వెళ్ళారు. ఇంద్రేశం పోలింగ్ కేంద్రం ఉన్న యూ పీ ఎస్ స్కూల్ వద్ద 6 వ వార్డు నుంచి పోటీలో ఉన్న బండి హరి శంకర్ ముదిరాజ్ తో కొద్ది సేపు పోలీసులు వాగ్వాదం చేశారు. వికలాంగ ఓటర్ల ను ఆయన దగ్గరుండి పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకు వెళుతుండ టంతో పోలీసులు అభ్యంతరం తెలిపారు. దీంతో కొద్ది సేపు పోలీసుల తో వాగ్వాదం జరిగింది. మొత్తం మీద పోలింగ్ అన్ని కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసింది. సైబరాబాద్ డి ఎస్ పీ ఉదయ్ కుమార్ బచ్చు గూడా పోలింగ్ కేంద్రం సందర్శించారు. అక్కడే విధి నిర్వహణ లో ఉన్న పటాన్ చెరు ఎస్ ఐ విద్యా చరణ్ రెడ్డి కి తగు సూచనలు చేశారు. మండలం లోని ఇంద్రేశం మున్సిపల్ ఎన్నికల్లో 80.55 ఓట్లు పోలవ్వగా, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 84.84 ఓట్లు పొలయ్యాయి.

# మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ జరగాలి

- **సెలవు రోజు అని కాలక్షేపం చేయకుండా బాధ్యతగా ఓటు వేయాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**రామాయంపేట, ఫిబ్రవరి 11(సిరి న్యూస్) :** బాధ్యతగా మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం రామాయంపేట మున్సిపాలిటీ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. శత శాతం ఓటింగ్ జరగాలని ,సెలవు రోజు కాలక్షేపం చేయకుండా బాధ్యతగా ఓటు వేయాల న్నారు. భారత ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు అందరికీ సమానం ఉంటుందన్నారు. దేశ రాష్ట్రపతి కైనా సామాన్య వ్యక్తికైనా సమానమైన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా అర్బన్ ఓటర్ నిజాయితీగా, నిక్కచ్చిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలో 148 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9:00 వరకు 10 శాతం ఓటింగ్ నమోదయిందని, ఓటింగ్ ప్రశాంతంగా నడుస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1408 పోలింగ్ కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలు వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ కార్యాలయం పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్ర తలకు విభాగం కలవకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు, మరుగుదొడ్లు ,టెంట్లు షామియానా ,కుర్చీలు వృద్ధులకు వీల్ చైర్లు పొడి చేసినట్లు తెలిపారు. మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, తూప్రాన్ , నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అయినట్లు కలెక్టర్ తెలిపారు.





## ఓటింగ్ సాగిందిలా...

**11 మున్సిపాలిటీల పరిధిలో 3,41,806 మంది ఓటర్లు ఉండగా ఉదయం 9 గంటల వరకు 45,076 ఓటు హక్కు వినియోగించుకోగా 13.19 శాతం నమోదైంది. ఉదయం 11 గంటల వరకు 1,04,851 ఓట్లు పోలవగా 30.68 శాతంగా నమోదైంది. అలాగే మధ్యాహ్నం 1 గంట వరకు 1,78,939 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 52.35 శాతం నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల వరకు 2,26,073 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 66.14 శాతం నమోదైంది. కాగా పోలింగ్ ముగిసే సమయ ◌ానికి పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో ఉన్న వారికి అవకాశం ఇవ్వగా మొత్తంగా 2,59,821 ఓట్లు పోలవగా 76.39 శాతం నమోదైంది. ఇలావుండగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీల వివరాలు ఇలావున్నాయి. సంగారెడ్డి మున్సిపాలిటీలో 83,668 ఓటర్లకు గాను 58,614 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 70.06 ఓటింగ్ శాతం నమోదైంది. జహీరాబాద్ లో 72.26 శాతం పోలింగ్ నమోదైంది. ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీలో 79.40 శాతం నమోదైంది. నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 72.64 శాతం నమోదైంది. అలాగే కోహిర్ మున్సిపాలిటలో 75.36 శాతం నమోదైంది. సదాశివపేటలో 78.82 శాతం, జిన్నారం మున్సిపాలిటీలో 90.98 శాతం, గడ్డపోతారంలో 86.08 శాతం, ఇస్నాపూర్‌లో 80.55, ఇంద్రేశంలో 84.84 శాతం, గుమ్మడిదలలో 80.99 శాతం నమోదైంది.**





# పుర పోరు ప్రశాంతం

- **నాలుగు మున్సిపాలిటిల్లో 74వార్డులకు ఎన్నికలు**
- **ఒక వార్డు ఏకగ్రీవం**
- **ఔరాంగబాద్ లో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు**
- **నర్సాపూర్,రామయంపేట మున్సిపాలిటీ ల్లో స్వల్ప ఉద్రిక్తత**
- **13న కౌంటింగ్.. అదే రోజు ఫలితాలు**

మెదక్ ప్రతినిధి, పిబ్రవరి 11(సిరి న్యూస్) మున్సిపల్ ఎన్నికల్లో కీలక గట్టమైనా పోలింగ్ ప్రక్రియ చెదురు మొదరు ఘటనలు మినహాయిస్తే మెదక్ జిల్లాలో బుధవారం ప్రశాంతంగా ముగిసింది.జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లోని 75వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఒక వార్డు ఎకగ్రీవం కావడంతో 74వార్డులకు ఎన్నికలు జరిగాయి. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో ఉదయం 7 గంటలకు ప్రారంబమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు 81.09శాతం నమోదైంది.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఔరంగబాద్ పోలింగ్ స్టేషన్ లో ఓటు హక్కు వినియోగించుకోగా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును విజనియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.నవాబ్ పేట లో 99ఏళ్ల వృద్ధుడు కిష్టయ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.ప్రతి రెండుగంటల కోసారి పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు 13.64శాతం,9నుంచి 11గంటల వరకు 35.94శాతం, 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 57.88శాతం, 1గంట నుంచి 3గంటల వరకు 71.65శాతం, 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 81.09గా పోలింగ్ నమొదలైనట్లు అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా రామాయంపేట మున్సిపాలిటీ లో 84.84శాతం నమోదు కాగా నర్సాపూర్ మున్సిపాలిటీ లో అత్యల్పంగా 78.61 శాతం నమోదైంది.

## నర్సాపూర్, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఉద్రిక్తత

నర్సాపూర్, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15వ వార్డులో బీజేపీ, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలు చొక్కాలు పట్టుకొగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని చెదరగొట్టారు. 8వ వార్డులో అధికార కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారని బిఆర్ఎస్ నేతలు ఘర్షణకు దిగారు.రామాయంపేట మున్సిపాలిటీ లోని గోల్పర్తి లో బీజేపీ అభ్యర్తి ఇంటింటికి వెల్లి డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు గుప్తా ఆందోళనకు దిగారు. పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళన విరమింపజేశారు.

## భారీ పోలీస్ బందోబస్త్

మున్సిపల్ ఎన్నికల వేళ జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్త్ నిర్వహించారు. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఈ సందర్భంగా ఆయన సందర్శించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాల నుంచి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.సాధారణ పరిశీలకులు రవి కిరణ్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. గట్టి బందోబస్తు మధ్య పోలింగ్ డబ్బాలను సీజ్ చేసి కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ నెల 13న కౌంటింగ్ జరగనుంది.అనంతరం ఫలితాలు వెల్లడించానున్నారు. కౌంటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.









# మా అభ్యర్థి కాలర్ పట్టుకుంటావా!

- దమ్ముంటే రా..నువ్వో నేనో తేల్చుకుందాం
- ★ సంగారెడ్డిలో జగ్గారెడ్డి హల్‌చల్..
- ★ కాంగ్రెస్ అభ్యర్థి అడ్డూ కాలర్ పట్టుకున్న సీఐ
- ★ పోలీసులతో వాగ్వివాదానికి దిగిన జగ్గారెడ్డి
- ★ పోలింగ్ ఆపివేయిస్తానంటూ హెచ్చరిక
- ★ బీఆర్ఎస్ కు తొత్తుగా పనిచేస్తున్నాడని ఆరోపణ
- ★ పోలింగ్ స్టేషన్‌లోకి చొచ్చుకెళ్ళేందుకు ప్రయత్నం
- ★ అడ్డుకున్న పోలీసులు
- ★ అడిషనల్ ఎస్పీ హామీతో సద్దుమణిగిన గొడవ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 11(సిరిన్యూస్)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాలర్‌ను సీఐ పట్టుకోవడంతో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ సందర్భంగా గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలింగ్ కేంద్రానికి వెళ్ళి హల్‌చల్ సృష్టించారు. ఒకదశలో పోలింగ్ సెంటర్‌లోకి దూసుకెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులకు, జగ్గారెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మున్సిపాలిటీలోని 34వ వార్డులో పోలింగ్ జరుగుతుండగా పోలీసులు కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో అక్కడే ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ కాంగ్రెస్ అభ్యర్థి అడ్డును కాలర్ పట్టుకుని లాగడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. సీఐ ప్రవర్తనపై కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసుల తీరుపై మండిపడుతూ పోలింగ్ ఆపేస్తాం అంటూ హెచ్చరించారు. ఆయన స్వయంగా పోలింగ్ బూత్‌లోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఐ బీఆర్ఎస్ నాయకులకు తొత్తుగా పనిచేస్తున్నాడని, అతను ఏమనా సినిమా హీరోనా..అతను ఎన్ని విధాలుగా అడ్డుపడినా చూస్తూ ఊరుకున్నామని ఇక సహించేది లేదని తెలిపారు. నా మీద కేసులు పెట్టినా సరే సీఐ వ్యవహారం ఏమిటో తేల్చుకునేదాకా వదిలేది లేదని భీష్మించారు. దీంతో డీఎస్పీ అక్కడికి చేరుకొని జగ్గారెడ్డిని సముదాయించడానికి ప్రయత్నించారు. కాగా జగ్గారెడ్డి ససేమిరా అంటూ సీఐని దుర్భాషలాడుతూ అవసరమైతే పోలింగ్ ఆపేస్తామంటూ హెచ్చరించారు. పరిస్థితి చేజారిపోతుండడంతో అడిషనల్ ఎస్పీ అక్కడికి చేరుకొని కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదును స్వీకరించి సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో జగ్గారెడి అక్కడినుండి వెళ్ళిపోయారు. దీంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.













# బ్రహ్మోత్సవాలకు కేతకి సంగమేశ్వర క్షేత్రం ముస్తాబు

**ఝరాసంగం(సంగారెడ్డి), ఫిబ్రవరి 11(సిరి న్యూస్) :**ఝరాసంగం క్షేత్రంలో శివ లింగాన్ని సాక్షాత్ బ్రహ్మదేవుడు ప్రతిష్టించినట్లు ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలుస్తుంది. కృతయుగంలో సూర్యవంశానికి చెందిన కుపేంద్ర అనే రాజు చర్మవ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. తన వ్యాధి నివారణకు ప్రతిరోజు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఒకానొకప్పుడు రాజు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడున్న కేతకి వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేశాడు. అతనికి పూర్తిగా స్వస్థత చేకూరిందంట రోజు రాత్రి రాజుకి సంగమేశ్వర స్వామి కలలో కనిపించి తానక్కడా ఉన్నానని శివలింగాన్ని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించుకొని ఆదేశించాడంట. అక్కడున్న నీటి గుండాన్ని పుష్కరినిగా మార్చి దానికి అష్ట తీర్థమని, అమృత గుండంగా పేరు పెట్టినట్లు అక్కడి ఆధారాల ద్వారా అర్థమవుతుంది. గర్భాలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దివ్య మంగళ లింగ రూపాన్ని ధరించిన భక్తులకు అపురూపమైన ఆధ్యాత్మికానందానికి లోనవుతారు. మంజీర నది తీరంలో వెలసిన ఈ స్వామిని సంగమేశ్వర స్వామి అని పిలుస్తారు. కేతకి సంగమేశ్వర స్వామిగా పూజలు అందుకుంటున్న ఈ స్వామిని మొదట బ్రహ్మదేవుడు కేతకి పుష్పములతో (కేతకి అంటే మొగిలి పువ్వులతో పూజించుట అని శిలా శాసనాల ద్వారా తెలుస్తుంది.

## ప్రచారంలో మరో పురాణ గాధ

స్థల పురాణానికి సంబంధించి మరో పురాణ గాధ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం కేతకి అనే అప్సరస ఓ ముని శాపంతో కేతకి మొగిలి వనంగా మారిందట. దీంతో శాప విమోచనాన్ని కోరి ఆమె శివుని గురించి గోరతపస్సు చేయగా ఆమె భక్తి వెచ్చిన శివుడు అక్కడ బాలలింగ రూపంలో వెలిశాడట. ఆ కారణంగా ఆ స్వామి సంగమేశ్వర స్వామిగా పూజలు అందుకుంటున్నట్లు తెలుస్తుంది. అలాగే సృష్టి అనంతరం బ్రహ్మదేవుడు శివుడిని కేతకి పుష్పములతో ఆరాధించాడంట ఆ కారణంగా ఈ స్వామికి కేతకి సంగమేశ్వర స్వామి అనే పేరు వచ్చిందంటారు. ప్రధాన ఆలయానికి వెనక భాగంలో అమృతగుండం దర్శనమిస్తుంది. ఆ గుండంలో స్నానం చేసేవారి చర్మ రుక్మతలన్ని పోతాయని భక్తుల విశ్వాసం అలాగే కాశీలోని గంగా నదిలోని ఓ ఝరా ఇక్కడ నీటి గుండంలో అంతర్లీనంగా కలుస్తుందంటారు. ఆలయంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవాలకు అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిమంది భక్తులు పాల్గొనే ఈ శోభను స్వయంగా చూడలే కానీ వర్ణించే శక్యం కాదు.

## కార్యక్రమాల వివరాలు.....

12 వ తేదీన స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రికి పల్లకి సేవ, భజనలు

13 వ తేదీన స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన రాత్రికి భజన

14 వ తేదీన స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం 5-00 గంటలకు శేష వాహన సేవ, గ్రామ ఊరేగింపు, రాత్రికి పల్లకి సేవ,భజనలు

15 వ తేదీన మహాశివరాత్రి, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమము, స్వామివారికి అభిషేకము, రాత్రి లింగోద్భవ సమయమున మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, ఋథ్వీక్కరణ, పల్లకి సేవ,భజనలు

16 వ తేదీన స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాకార హోమము, నవగ్రహ శాంతి హోమం, సాయంత్రం 5-00 గంటలకు నంది వాహన సేవ, రాత్రి 12 గంటలకు అగ్నిగుండము పూజ, అగ్ని ప్రతిష్ట.

17 వ తేదీన ఉదయం 4 గంటల 30 నిమిషాలకు అగ్నిగుండం, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్ర స్వాహకార హోమము, పూర్ణాహుతి సాయంత్రం 5 గంటలకు, శ్రీ పార్వతీ సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవం, రాత్రి 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి విమాన రథోత్సవం,

18 వ తేదీన స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, పల్లకి సేవ భజనలు

19 వ తేదీన స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, లక్ష బిల్వార్చన,పల్లకి సేవ అన్నదానం







కేతకి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు, త్రాగునీరు, చ లువ పందిళ్లు, అమృత గుండంలో స్నానాలు ఆచరణ చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం జాతర సందర్భంగా జహీరాబాద్ నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు. శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. భక్తులకు అందుబాటులో లడ్డు, పులిహోర ప్రసాదాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసుల సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

**ఆలయ కార్యనిర్వాణాధికారి శివ రుద్రప్ప**



శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు,త్రాగు నీరు, ఆవరణలోని అమృత గుండంలో స్థానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు,భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

**కేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్**

# పిల్లుట్ల దొంగతనం కేసులో నిందితులెవరో..?



- నాలుగు నెలలు గడిచిన దొరకని దొంగలు

**శివ్వంపేట ఫిబ్రవరి 11 ( సిరి న్యూస్)** గత నాలుగు నెలల క్రితం జరిగిన దొంగతనం కేసులో దొంగలెవరో ఇంతవరకు దొరికింది లేదు. ఇక వివరాలలోకి వెళ్తే.. మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గత సంవత్సరం అక్టోబర్ నెల 10న పిల్లుట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్ఓ గంగుల కిష్టారెడ్డి ఇంటిలోకి రాత్రి సమయంలో ఇంటి కమాన్ పొయ్యిలో నుండి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఇంట్లో దాచిన మూడు తులాల బంగారంతో రూ.60 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఇంట్లో ఇద్దరే వృద్ధ దంపతులు ఉంటుండడంతో అదునుగా భావించిన దొంగలు, పక్కా ప్రణాళికతోనే కిష్టారెడ్డి ఇంట్లో దొంగలు దొంగతనం చేశారని విషయాన్ని గ్రామస్థులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.దొంగతనం జరిగిన సమాచారాన్ని అందుకొని శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో పాటు మెదక్ నుండి క్లూస్ టీం బృందం పిల్లుట్ల గ్రామానికి చేరుకొని, ఆధారాలతో పాటు, బీరువాపై, ఇతర వస్తువులపై ఉన్న దొంగల వేలిముద్రలను సేకరించారు. ఐనగాని నాలుగు నెలలు గడిచినప్పటికి కూడ ఇంతవరకు దొంగలు దొరికిన ఆనవాళ్లు మాత్రం లేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలు గడిచిన దొంగలు దొరకడం లేదంటే ఇది నిందితుల చాకచక్యమా...పోలీసుల నిర్లక్ష్యమా అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ నెలలో గంగుల కిష్టారెడ్డి ఇంట్లో దొంగలు పడి బంగారంతో పాటు నగదు దోచుకెళ్లిన ఘటన మరువక ముందే గ్రామానికి చెందిన యశ్వంతారావుపేట భూషమ్మ ఇంటిలో, వెంకట్రావుపేట లచ్చయ్య ఇంటిలో కూడ దొంగలు పడి నగదును ఎత్తికెళ్లిన ఘటనలు చోటుచేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.నిందితులను గుర్తించి తమకు పోలీసులు తగిన న్యాయం చేయాలనీ వృద్ధ దంపతులు కిష్టారెడ్డి, అనసూయ విజ్ఞప్తి చేశారు.ఇదే విషయమై ఎస్ఐ మధుకర్ రెడ్డిని వివరణ కోరగా.. పిల్లుట్ల దొంగతనం కేసులో సమగ్ర విచారణ చేపట్టామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.




# బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు మధ్య ఘర్షణ

**నర్సాపూర్ ఫిబ్రవరి 11 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయం వేడెక్కింది మంగళవారం రాత్రి 4 5వ వార్డులలో డబ్బులు పంపిణీ విషయంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య ఘర్షణ జరిగింది బుధవారం పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా 15 వార్డులో బిజెపి ,టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత మొదలైంది ఓటు వేయడానికి వస్తున్న ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఒక వర్గం ఆందోళన చేసింది దీనితో రెండు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా ప్రచారం చేయడంతో ఈ క్రమంలో రెండు పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో గుమిగూడడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ మొదలై అది కాస్త పెరిగి చొక్కలు చించుకొనె విధంగా కొట్టుకున్నారు 8 వ వార్డ్ లో ఎన్నికలు జరుగుతుండగా డబ్బులు పంపిణీ చేస్తున్నారని బీ ఆర్ఎస్ అభ్యర్థి ఆందోళన చేశారు దీనితో పోలింగ్ కేంద్రం పరిసరాలలో ఓటర్లకు ఏమి జరుగుతుందో అర్థం కాలేదు స్థానిక ఓటర్లు ప్రజల భయాందోళన గురయ్యారు గొడవను గమనించిన పోలీసులు వెంటనే ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితి అదుపులోకి తెచ్చారు 144 సెక్షన్ అమలులో ఉన్నది నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యకర్తలు వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

# ఇతర మండలాలకు ఇసుక రవాణా ఆపండి

- ఇప్పటికీ మా వద్ద
- ఇసుక నిలువలు తగ్గాయి
- మెల్లూరు
- సర్పంచ్ రంగారెడ్డి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 11,( సిరి న్యూస్)** వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలోని హల్దీ వాగు నుండి ఇతర మండలాలకు ఇసుక రవాణాను ఆపాలని మెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామ సమీపంలోని హల్ది వాగులో విచ్చలవిడిగా ఇతర మండలాల నుండి ఇసుక నింపేందుకు ట్రాక్టర్లు వాగులోకి రాగా వాటిని అడ్డుకొని మెల్లూరు గ్రామస్తులతో కలిసి వెనక్కు పంపారు. వెల్దుర్తి మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు ప్రభుత్వ గృహ నిర్మాణలకు ఇసుక తరలిస్తే సరేనని అలాకాకుండా ఇతర మండలాలకు తమ గ్రామం నుండి ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడగంటి త్రాగు , సాగు,నీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా గ్రామ సమీపంలోని హల్ది వాగులో ఇసుక నిలువలు ఎప్పటికీ తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# మూడు పాఠశాలల్లో డీఈఓ వెంకటేశ్వర్లు తనిఖీలు



**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం నాడు మూడు పాఠశాల ల్లో ఆకస్మిక తనిఖీ లు చేపట్టారు. అమీన్ పూర్ ఉన్నత పాఠశాల తో పాటు రామచంద్రాపురం మండలం పరిధి లోని కాచిరెడ్డి పల్లి, వడ్డెర బస్తీ స్కూల్ లను ఆయన తనిఖీ చేశారు. జిల్లా స్థాయి తనిఖీ బృందం నోడల్ అధికారి రామ కృష్ణారెడ్డి ఆయన వెంట ఉన్నారు. ఇందులో భాగంగా ప్రశ్నాపత్రాలు ఎఫ్.ఎల్. ఎన్., సి.సి.ఈ., పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్నం భోజన రికార్డులు, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, టిఎల్ఎం ల కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మూడవ తరగతి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నిర్వహణ నిర్వహించాల్సిన రికార్డులు పరిశీలించారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయులు కృష్ణయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, ప్రా.పా.కాచిరెడ్డిపల్లి, ప్రా.పా.వడ్డెరబస్తి.లలో తదితరులు పాల్గొన్నారు. రెండు పాఠశాలల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అమీన్ పూర్ ఉన్నత పాఠశాల లో హెడ్ మాస్టర్ సోముల నాయక్, టీచర్ శ్రీదేవి లు ఉన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతం 81.30%



**తూప్రాన్ ఫిబ్రవరి 11 సిరి న్యూస్** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయని తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు ఉదయం 10 వ వార్డు బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎలక్షన్ ఏర్పాట్లను పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్ ఐ ఏ ఎస్ అధికారి రవి కిరణ్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పరిశీలించారు మున్సిపల్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు నమోదైన పోలింగ్ శాతం 81.30% నమోదు కాగా

మహిళలు. 8411
పురుషులు.8059
ఇతరులు. 0
మొత్తం.16470
ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు

# నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 78.61% ఓటింగ్ నమోదు




**నర్సాపూర్ ఫిబ్రవరి 11 (సిరి న్యూస్)**నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఉదయం చిన్న చిన్న ఘటనలు జరిగిన మధ్యాహ్నం సమయం నుండి ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఓటింగ్ ముగిసే సమయానికి 78.61 శాతం నమోదు అయింది మహిళలు 6804 పురుషులు 6462 ఇతరులు 01 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు



# చెదురు ముదురు సంఘటనలు మినహా

- రామాయంపేటలో
- మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం
- కలెక్టర్, అడిషనల్
- ఎస్పీ సందర్శన
- గోల్పర్థి లో కొద్దిసేపు
- కాంగ్రెస్ బిజెపి మధ్య ఉద్రిక్తత
- 84.77 శాతం పోలింగ్

**రామాయంపేట, ఫిబ్రవరి 11(సిరి న్యూస్)** చెదురు ముదురు సంఘటనలు మినహాయిస్తే, రామాయంపేట పట్టణంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది, సరిగ్గా అదే సమయంలో కలెక్టర్ రాహుల్ రాజు రామాయంపేట చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అక్కడే ఉన్న పోలీసులను కోరారు. 100% పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. అయితే రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉన్నాయి. ఈ 12 వార్డులకు గాను పట్టణములో 24 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశారు. ఎన్నికల భద్రత పర్యవేక్షణ కోసం డి.ఎస్.పి సుభాష్ చంద్రబోస్ (సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ కి చెందిన) ఆధ్వర్యంలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ తో పాటు మరో C.I. స్థానిక ఎస్సై బాలరాజు తో పాటు మరో నలుగురు ఎస్సైలు, 150 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. మున్సిపాలిటీ నీ నాలుగు జోన్ లు గా విభజించారు. ప్రతి జోన్ కు ప్రత్యేకంగా రూట్ ఆఫీసర్లు, ప్రొసీడింగ్ ఆఫీసర్లు బాధ్యతలు తీసుకొని పోలింగును ప్రశాంతంగా పూర్తి చేశారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 12 వార్డుల్లో 84.77 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు... అయితే గతంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో రామాయంపేటలో 86.12 శాతం ఓటింగ్ నమోదయింది. గతంలో, తాజాగా ఇప్పుడు జరిగిన పోలింగ్కు పోలిస్తే రెండు శాతం తక్కువ అయింది... ఉదయం 9 గంటల ప్రాంతంలో అడిషనల్ ఎస్పీ మహేందర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ లను పరిశీలించారు. సిబ్బందికి, పోలీసులకు తగు సూచనలు ఇచ్చారు.మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో కొద్దిసేపు కాంగ్రెస్, బిజెపి పార్టీ ల మధ్య ఆందోళన జరిగింది. రెండు పార్టీల వారు ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు చేసుకోవడంతో కొద్దిసేపు గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.. గ్రామంలో బిజెపి ఏడవ వార్డు కౌన్సిలర్ అనంతలక్ష్మి ఇంటింటికి వెళ్లి డబ్బులు పంచుతుందని, అదే వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గజవాడ నాగరాజు గుప్తా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుడు ఆందోళన దిగారు. దీంతో ఇద్దరు మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. డబ్బులు మీరు పంచుతున్నారు అంటే, మీరు పంచుతున్నారు అంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, పరిస్థితి అదుపు తప్పే సమయంలో స్థానిక వెంకటరాజ గౌడ్ చేరుకొని రెండు వర్గాలకు నచ్చజెప్పి, స్థానికేతరులను అక్కడ నుండి పంపించి వేశారు. దీంతో గొడవ సద్దుమణిగింది..సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పట్టణంలోని దళితవాడలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య చిన్నపాటి గొడవ ప్రారంభం కాగా, పోలీసులు రెండు వర్గాలకు నచ్చే చెప్పి అక్కడి నుండి పంపించి వేశారు. మొత్తానికి రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికలు ఎలాంటి గొడవ లేకుండా ప్రశాంతంగా పూర్తి కావడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.







## గుమ్మడిదల మున్సిపాలిటీలో
# ప్రశాంతంగా ఎన్నికలు



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 11 (సిరి న్యూస్)** గుమ్మడిదల మున్సిపాలిటీలో ని 22 వార్డులలో 23926 ఓట్లకు గాను 19514 ఓట్లు పోలయినాయి. 81.6 పోలింగ్ శాతం నమోదు అయింది. గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను గుమ్మడిదల బొంతపల్లి వీరన్న గూడెం దోమడుగు అన్నారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఎక్కడ ఎలాంటి ఘర్షణలకు చోటు లేకుండా ప్రశాంతంగా మూసాయి. ఉదయం నుండి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి అభ్యర్థుల మద్దతుదారులు వివిధ రకాల వాహనాలలో వృద్ధులను వికలాంగులను ఇండ్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకుపోయి ఓటు హక్కును వేయించారు. మున్సిపల్ పోలీస్ శాఖ సంయుక్తంగా ఇలాంటి ఘర్షణీయ సంఘటనలు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.



## ఓటు మన హక్కు
# ఓటు వెయ్యడం మన బాధ్యత

- ఓటు హక్కును వినియోగించుకున్న
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



**నర్సాపూర్ ఫిబ్రవరి 11 (సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిలుముల శేషసాయి రెడ్డి నర్సాపూర్ పట్టణంలో 2వార్డు లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు మన హక్కు, ఓటు వెయ్యడం మన భాధ్యత ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు, ప్రజల చైతన్యంతోనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని వారు పేర్కొన్నారు.

## నేడు మెదక్ లో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

**మెదక్ ప్రతినిధి,పిబ్రవరి 11(సిరి న్యూస్)**సీఎం కప్ 20 25 జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఈనెల 12న మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ 2025 క్రీడోత్సవాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు సంబంధించి యువతి యువకులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 17 నుండి ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు క్లస్టర్ స్థాయి, మండల స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో క్రీడా పోటీలు పూర్తి చేసుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారుగా 450 మంది క్రీడాకారులు ఈ క్రీడా టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 20 నుండి 23 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. క్రీడల నిర్వహణకు జిల్లాలో గల సుమారు 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిది గా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అడిషనల్ ఎస్పీ మహేందర్ జిల్లా విద్యాధికారి విజయ సిఈఓ ఎల్లయ్య మెదక్ ఆర్డీఓ రమాదేవి మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# గీతం హ్యూమానిటీస్ డీన్ గా డాక్టర్ రతిన్ రాయ్

- హృదయపూర్వకంగా స్వాగతించిన గీతం నాయకత్వం



**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం లోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జి.ఎస్.హెచ్.ఎస్.) డీన్ గా డా. రతిన్ రాయ్ నియమితులయ్యారు. గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.)లో విశిష్ట ఫెలో అయిన డాక్టర్ రాయ్ ప్రపంచ వ్యాప్తంగా గౌరవనీయమైన ఆర్థిక వేత్త, పబ్లిక్ పాలసీ పండితుడే గాక విద్యా, పబ్లిక్ ఫైనాన్స్ లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి. అంతర్జాతీయ అభివృద్ధిలో అత్యుత్తమ నాయకత్వం వహించారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్ లో డాక్టర్ రాయ్ పీహెచ్.డీ., ఎం.ఫిల్. పట్టాలను పొందారు. ప్రస్తుతం ఆయన లండన్ లోని ఓవర్సీస్ డెవలప్ మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఓడీఐ గ్లోబల్)లో విజిటింగ్ సీనియర్ ఫెలోగా సేవలందిస్తున్నారు. ఆయన విశిష్ట కెరీర్ లో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్.ఐ.పి.ఎఫ్.పి.) డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా, బ్రెజిల్ లోని యు.ఎన్.డి.పి.లోని ఇంటర్నేషనల్ పాలసీ సెంటర్ ఫర్ ఇన్ క్లూజివ్ గ్రోత్ (ఐ.పి.సి-ఐ.జి)లో డైరెక్టర్ వంటి ప్రముఖ పదవులలో రాణించారు.వీటికి అదనంగా, డాక్టర్ రాయ్ ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమంలో అనేక సీనియర్ సలహాదారు పదవులను నిర్వహించారు. భారతదేశ 13 వ ఆర్థిక కమిషన్ కు ఆర్థిక సలహాదారుగా, భారత ప్రధాన మంత్రికి ఆర్థిక సలహా మండలి సభ్యుడిగా జాతీయ విధానానికి డాక్టర్ రాయ్ విస్తృతంగా దోహద పడ్డారు. డాక్టర్ రాయ్ నియామకం జి.ఎస్.హెచ్.ఎస్.కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఆయన మేధో నాయకత్వం, గొప్ప విధాన అనుభవం, ప్రపంచ దృక్పథం, విద్యా నైపుణ్యం, పరిశోధన ఆవిష్కరణ, సంస్థాగత వృద్ధిని గణనీయంగా బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు. డాక్టర్ రతిన్ రాయ్ నియామకాన్ని గీతం నాయకత్వం హృదయపూర్వకంగా స్వాగతించింది. ఆయన దార్శనిక నాయకత్వం, గీతం విద్యా సమాజానికి విలువైన తోడ్పాటును అందించగలదని వారు ఆశాభావం వ్యక్తపరిచారు.

## పటాన్‌చెరులోని అన్ని మున్సిపాలిటీల్లో
# బీఆర్ఎస్ దే విజయం

- పోలింగ్ శాతం పరిశీలించిన ఆదర్శ్ రెడ్డి
- బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా

**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** పటాన్ చెరు నియోజక వర్గంలోని అయిదు మున్సిపాలిటీ లలో బి ఆర్ ఎస్ జెండా ఎగుర వేయడం ఖాయమని నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ ఆదర్శ్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు ఆయన నియోజకవర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటించి పోలింగ్ శాతంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. పర్యటన సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను బట్టి పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ ఆధిక్యత కనిపిస్తోందని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థులకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, ముఖ్యంగా యువత, మహిళలు, కార్మిక వర్గం బీఆర్ఎస్ వైపే బలంగా ఉన్నారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం లోని అన్ని మున్సిపాలిటీ ల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆదర్శ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలాగే పోలింగ్ ముగిసే వరకు పార్టీ శ్రేణులు మరింత అప్రమత్తంగా పనిచేసి, ప్రతి ఓటర్‌ను పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చేలా కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీలో బాధ్యతలు నిర్వహించిన ఇన్‌చార్జిలను అభినందిస్తూ, వారి సమన్వయం వల్లే పార్టీ ప్రచారం, పోలింగ్ నిర్వహణ విజయవంతంగా కొనసాగిందని ప్రశంసించారు.



## కార్మిక హక్కుల రక్షణ కోసం గళమెత్తండి!

- భారత్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ పిలుపు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనలు ఈ నెల 12 వ తేదీన అంటే నేడు గురువారం నాడు నిర్వహించ తలపెట్టిన ఒక రోజు సమ్మెను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కార్మిక సంఘం నాయకులు మాజీ ఎం పీ పీ, భారత్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి (బి ఆర్ టీ యు) యాదగిరి యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఇక్కడ మాట్లాడుతూ ఫిబ్రవరి 12, దేశవ్యాప్త అఖిల భారత సమ్మెకు నేపథ్యంలో భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పిలుపును అందుకుని, ఈ పోరాటాన్ని జయప్రదం చేయాలని అన్నారు. 4 లేబర్ కోడ్లు రద్దు కై ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హైర్ & ఫైర్ విధానం రద్దుకై, ఉద్యోగ, ఉపాధి భద్రతకై... 8 గంటల పని దినం అమలు కై విద్యుత్ సవరణ బిల్లు-2025 రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై కనీస వేతనాల పెంపు కోసం మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా,చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగ స్వాములు కావాలన్నారు. ఫిబ్రవరి 12 నాడు మన ఐక్యతే మన ఆయుధంగా ముందుకు సాగాలన్నారు.కార్మిక సమ్మె, బైక్ ర్యాలీలో ఎక్కువ సంఖ్య లో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ముఖ్య అతిథి గా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరు అవుతున్నారన్నారు. ఎన్. యాదగిరి యాదవ్ బి ఆర్ టీ యు రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షత న జరిగే ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు ఇస్నాపూర్ ఐలా భవన్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.భారీ బైక్ ర్యాలీ లో పటాన్ చెరు పరిధి లోని అన్ని కంపెనీల కార్మికులు, సోదరీ సోదరులు ఈ సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని, బైక్ ర్యాలీ ని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకున్న నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు, ఫిబ్రవరి 11, (సిరి న్యూస్):** బుధవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని చిట్కుల్ జిల్లాపరిషత్ హై స్కూల్ లో సమాజ సేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే తగిన ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.